ప్రజాశక్తి
శనివారం 10 ఆగస్టు 2024 5 విజయనగరం



ఎరువుల గోడౌన్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఎరువుల కోసం రైతుల ఆందోళన

ప్రజాశక్తి-వేపాడ

మండలంలో కెజిపూడి గ్రామంలో శుక్రవారం ఎరువుల కోసం రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. రైతు సేవా కేంద్రానికి ఎరువులు వచ్చి మూడు రోజులైనా ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్ఎస్‌కె సిబ్బంది వినోద్ వ్యవహార శైలిపై మండిపడ్డారు. అధికారులు స్పందించి ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేటీకరణపై ఉద్యమం

రైతు, కార్మిక, మహిళా సంఘాల నిరసనలు

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు, రైతులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో దేశంలో కార్పొరేటీకరణను ప్రజలంతా వ్యతిరేకించాలని కార్మిక,రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా డే సందర్భంగా కార్పొరేటీకకరణకు వ్యతిరేకంగా శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ కన్వీనర్ బి.రాంబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వ రంగసంస్థల పరిరక్షణ, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయరంగాన్ని కార్పోరేట్ ల నుండి కాపాడాలని, కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, లారీ డ్రైవర్స్, ముఠా వర్కర్స్‌కు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తొత్తడి పైడపు నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్, రైతు సంఘం (సిపిఐ) జిల్లా కార్యదర్శి డేగల అప్పలరాజు, రైతు సంఘం నాయకులు ఈదుబిల్లి అప్పారావు, సూరి దేవుడు, సంతోష్, గంగు నాయుడు, సిఐటియు నాయకులు టివి రమణ, నగర నాయకులు బి. రమణ, బి.సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని జిసిసి సబ్బుల తయారీ కేంద్రం వద్ద సిఐటియు ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఎ.జగన్మోహనరావు, ఐద్వా నాయకులు వి.లక్ష్మి మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని, గిరిజన అటవీ సంపదను, ఆహార ఉత్పత్తులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిఎస్‌టిని ఎత్తివేసి గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, తద్వారా కార్పొరేట్ ఉత్పత్తులకు చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుజాత ,రమణమ్మ, భారతి,సంతు, శేషు , స్వామి,ఆదినారాయణ ,సురేషు, తదితరులు పాల్గొన్నారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ మొదలైన మత్తు పదార్థాలను పారద్రోలాలని ఐదా ఆధ్వర్యాన ఎల్‌బిజినగర్‌లో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు వి. లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు పుణ్యవతి, నాయకులు కె .కుమారి, ఎం.లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

గజపతినగరం : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మద్యం, గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా డే సందర్భంగా మండలంలోని పురిటిపెంట కాలనీలో ఐద్వా ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.హరికృష్ణ వేణి, జి.రత్నసాగరి, నగర పైడమ్మ, నగర పెంటమ్మ, వసంత అప్పల రాము, జెర్రీ వర తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ నినాదంతో ఎపి రైతుసంఘం ఆధ్వర్యాన పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్సు వద్ద ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడారు.

తెర్లాం : మండల కేంద్రంలోని ఎపి రైతు సంఘం, సిపిఎం ఆధ్వర్యాన ఎస్‌బిఐ బ్రాంచి నుండి పంచాయతీ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోపాలం, రైతులు పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణంలో కళాసీ సంఘం నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేసి, నిరసన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కళాసీ సంఘం అధ్యక్ష, కార్యదర్శి బి.అప్పలస్వామి, డి.వర్మ, రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, సూరిబాబు, రాజు, నాయకులు అప్పారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

గజపతినగరంలో నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు, మహిళలు

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ • ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ప్రజాశక్తి-విజయనగరం కోట

విద్య ద్వారా ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. చదువు తమ జీవన విధానాన్ని మారుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. వివిధ గిరిజన కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు సంప్రదాయ గిరిజన నృత్యాలు, ఆదివాసీ కళలను ప్రదర్శించారు. ముందుగా ఆదివతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులంతా బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఐటిడిఎ ద్వారా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. అవసరమైతే విద్య, వైద్యం గిరిజనులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాల్సి ఉందన్నారు. డికెపట్టి గిరిజన గ్రామానికి ఫీడర్ అంబులెన్సుల ద్వారా వైద్యాన్ని అందిస్తామన్నారు. ఐటిడిఎ సహకారంతో చిన్నచిన్న పరిశ్రమల స్థాపనకు గిరిజనులకు అవకాశం ఉందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయనగరంలో గిరిజనుల కోసం స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. డికె పట్టికి రహదారి నిర్మాణానికి, తాటిపూడి రిజర్వాయర్‌లో బోటు షికారు వీలైనంత త్వరగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని త్వరగా పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కృషి జరుగుతున్నప్పటికీ, ఇంకా కొన్నిచోట్ల విద్య, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవనాన్ని వీలైనంత త్వరగా స్వాధీనం చేస్తామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు, గ్రామాలన్నిటికీ సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని గిరిజనులు ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ కోరారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న విద్య, రిజర్వేషన్ల సద్వినియోగం చేసుకోవడం ద్వారా గిరిజనులు కొంతమేర అభివృద్ధి చెందారని, ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు.

జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా బిసి సంక్షేమాధికారి కిడారి సందీప్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి బి.రామానందంతో పాటు, వివిధ గిరిజన సంఘాల నాయకులు తుమ్మి అప్పలరాజుదొర, డివిజి శ్యామ్, ఎ.వెంకటరమణ, బి.లక్ష్మణరావు తదితరులు మాట్లాడారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ తదితర పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన గిరిజన విద్యార్థులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఉన్నతి పథకం ద్వారా 36 మంది గిరిజన మహిళా సంఘాల సభ్యులకు రూ.18లక్షల విలువైన చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులను, గిరిజన సంఘాల నాయకులను ఘనంగా సత్కరించారు.

అడవితల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్, కలెక్టర్ అంబేద్కర్, ఎమ్మెల్యే

సిటియులో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

విజయనగరంటౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సెంచురి గ్రూప్ ఆఫ్ బిజినెస్ సిఇఒ కె.ధరణి మాట్లాడుతూ గిరిజనులకు చాలా మంచి అభ్యాసన నైపుణ్యాలు ఉంటాయని, వాటిని తగు రీతిలో మలిస్తే వారు అన్నింటా రాణిస్తారని తెలిపారు. అనంతరం డీన్ ముఖ్యామల శరత్‌చంద్రబాబు, రిజిస్ట్రార్ తంత్రపాగ్ శ్రీనివాసన్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులు గిరిజన నృత్యాలు, పాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ చైర్మన్ డా.అనిరుధ్ కుమార్, డా.పి.శ్రీదేవి, డా. బొంతు కోటయ్య, డా. ప్రమా, డా.వెంకటేశ్వర్లు, డా.ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ పాల్గొన్నారు.

శృంగవరపుకోట : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు ఆదివాసీ దినోత్సవ ఏర్పాటు, విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు, లెక్చరర్ చల్లా శ్రీనివాసరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ జి.ఈరన్న, ఎన్‌సిసి ఆఫీసర్ షేక్ వలీఖాన్ పాల్గొన్నారు.

వేపాడ : వేపాడ మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గిరిజన సంఘం మండల అధ్యక్షులు వంతు గౌరునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అడవి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. సమర్పించడం జరిగింది బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు సమర్పించారు. కార్యక్రమంలో పరపల సన్యాసిరావు, కొప్పల అప్పారావు, గురుమూర్తి, ఉగ్గిన ఈశ్వరరావు, లక్ష్మణరావు, సీతారాం, అప్పలరాజు, డి.అబద్ధం, పి.దేవుళ్లు, సూరిబాబు, మహేష్, వెంకటరావు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 67 మంది ఎంపిక

విజయనగరంకోట : స్థానిక ఎంఆర్ కళాశాలలో జిల్లా ఉపాధి కల్పనశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 67 మందిని తదుపరి దశకు ఎంపిక చేశారు. సంగీత మొబైల్స్, డెక్కన్ ఫైన్ కెమికల్స్, రిలయన్స్ జియో ఫైబర్, క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్ కంపెనీల్లో వివిధ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు మొత్తం 251 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ పర్యవేక్షణలో జరిగిన ఈ మేళాలో ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సాంబశివరావు, కంపెనీల హెచ్‌ఆర్‌లు జవీద్, జ్ఞానేశ్వర్, ఎస్.సూరిబాబు, చక్రధర్, యంగ్ ప్రొఫెషనల్ యశ్వంత్ బాబు, ఉపాధి కార్యాలయం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్గో పార్సిల్ సర్వీసు అదనపు భవనం ప్రారంభం

విజయనగరంకోట : ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్గో పార్సిల్, కొరియర్ విభాగం అదనపు భవనాన్ని జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చింతా రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల కోరిక మేరకు పార్సిల్, కొరియర్ బుకింగ్, డెలివరీ కౌంటర్‌లో ఎక్కువ కాలం వేచి ఉండకుండా సమయాన్ని వేగవంతమైన మెరుగైన సేవలను విస్తత పర్చేందుకు అదనపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జోనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.వెంకటరాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ , జోనల్ కమర్షియల్ మేనేజర్ బి. అప్పలనాయుడు, రీజియన్ మెకానికల్ ఇంజినీర్ కె.శ్రీనివాసరావు, డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, కమర్షియల్ మేనేజర్ హెచ్ దివ్య , సివిల్ ఇంజినీర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో పనిచేసి ప్రతిష్ట పెంచాలి

ఆర్మ్‌డ్ రిజర్వు పరేడ్‌లో ఎస్‌పి వకుల్

ఎఆర్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-విజయనగరం కోట

విధి నిర్వహణలో క్రమశిక్షణ వ్యవహరించి పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని ఎస్‌పి వకుల్ జిందాల్ అన్నారు. పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రతి శుక్రవారం నిర్వహించే ఆర్మ్‌డ్ రిజర్వుడు పరేడ్‌కు ఎస్‌పి ముఖ్య అథిదిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు నిర్వహించే విధులు, బాధ్యతలపై దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్మ్‌డ్ రిజర్వు, సివిల్ పోలీసు సిబ్బంది, పోలీసుశాఖలో భాగస్వామ్యులైన హోంగార్డులు విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. న్యాయం కోసం పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఏ బాధ్యతలను, విధులను అప్పగించినా వాటిని ఎంతో క్రమశిక్షణ, అంకితభావంతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించి, పోలీసు శాఖకు గౌరవాన్ని మరింతగా ఇనుమంటింపజేయాలని పోలీసు సిబ్బందికి దిశా నిర్ధేశం చేసారు. ఎవరైనా విధి నిర్వహణలో అలసత్వంగా వ్యవహరించినా, క్రమశిక్షణ ఉల్లంఘించినా, వారిపై కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం, పోలీసు ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి అస్మా ఫర్హీన్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎంఎం సోల్మన్, ఎఆర్ డిఎస్‌పి యూనివర్స్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, భగవాన్, పలువురు ఆర్.ఎస్.ఐ.లు, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్‌పి వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం 'పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలు విన్నవించుకోగా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బంది బదిలీలు, ప్రమోషన్స్, అనారోగ్యపరమైన సమస్యలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యల నిలిపివేయాలని కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు తెలిపారు.

విఆర్‌ఎలకు నైట్ డ్యూటీలు వేయొద్దు

జెసికి విఆర్‌ఎల సంఘం వినతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సర్వీసు రూల్స్ నిబంధనలకు విరుద్ధంగా విఆర్‌ఎలతో రాత్రిపూట డ్యూటీలు చేయించడం వెంటనే విరమించాలని విఆర్‌ఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బి.సూర్యనారాయణ కోరారు. ఈ మేరకు శుక్రవారం జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన విఆర్‌ఎలకు ప్రమోషన్లు కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా పే స్కేలు అమలు చేయాలని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న విఆర్‌ఎలను విఆర్‌ఒలుగా గుర్తించాలని కోరారు. సిసిఎల్‌ఎ గతంలో ఇచ్చిన రూల్స్ కు విరుద్ధంగా ప్రస్తుత సిసిఎల్ఎ నుంచి రాత్రిపూట డ్యూటీలు వేస్తూ సర్క్యులర్ జారీ చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, రికార్డ్ అసిస్టెంట్, విఆర్‌ఒ, తదితర పోస్టులలో అర్హులైన విఆర్‌ఎలను నియమంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో సోలార్‌ప్లాంట్ పునరుద్ధరణ

కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

ద్వారపూడి గ్రామం వద్ద కొండపై ఉన్న సోలార్ ప్లాంట్‌ను 15 రోజుల్లో పునరుద్ధరించాలని కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు స్పష్టంచేశారు. శుక్రవారం తన ఛాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేసి, సోలార్ ప్లాంట్ పరిస్థితి పై కలెక్టర్ ఆరా తీశారు. నెడ్ కాప్ ఆధ్వర్యంలో 4.8 కోట్ల రూపాయల ఖర్చుతో 2017లో ప్లాంట్ ఏర్పాటు చేశారని, పదేళ్ల వరకు కాంట్రాక్టరే నిర్వహణ చూడాల్సి ఉందని కార్పొరేషన్ కమిషనర్ మల్లయ్య నాయుడు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం ప్యానెల్స్ అన్నీ పాడైపోయాయని, వాటిని పునరుద్ధరించడానికి కనీసం 2 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని నెడ్ కాప్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ప్లాంట్‌ను నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల నష్టం జరిగిందని, కాంట్రాక్టర్‌కు, నెడ్ కాప్ అధికారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాత ఫైల్ తీసి నోటీసులు జారీ చేయడంతోపాటు టెండర్, అగ్రిమెంట్ కాపీలను వెంటనే సబ్‌మిట్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇఇ శ్రీనివాసరావు, నెడ్‌కాప్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అంబేద్కర్

స్థానికులకే వంద శాతం ఉద్యోగాలు

జిల్లాలోని అన్ని కర్మాగారాల్లో, చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో స్థానిక ఉద్యోగాలు నిబంధనల మేరకు 75 శాతం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. గత వారం జరిగిన సమావేశంలో అన్ని కంపెనీలలో తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ అధికారులు కర్మాగారాల్లో తనిఖీలు నిర్వహించారు. నూరు శాతం స్థానికత ఉన్నట్లు శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో నివేదికలను అందించారు. ప్రతి నెలా 25లోపు ఈ మూడు శాఖలు నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి అరుణ పాల్గొన్నారు.

బుద్ధదేవ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-మెంటాడ

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యకు సిపిఎం నాయకులు ఘన నివాళు లర్పించారు. శుక్రవారం మండలంలోని లోతుగెడ్డలో సిపిఎం మండల కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యాన బుద్ధదేవ్ సంతాప సభ నిర్వహించారు.

నెల్లిమర్ల : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. బెంగాల్‌ని అభివృద్ధి బాటలో నడిపించి, నిరాడంబర జీవనం సాగించారని కొనియాడారు. బుద్ధదేవ్ భట్టాచార్య మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

బుద్ధదేవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాములు, తదితరులు

ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఆర్‌జెడి

ప్రజాశక్తి-కొత్తవలస

మండలంలోని అర్ధాన్నపాలెం వద్ద ఉన్న ఎపి ఆదర్శ పాఠశాలను ఆర్‌జెడి విజయభాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయో పిల్లల్ని ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ఏ విధంగా అమలవుతుందో స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చదువు పట్ల శ్రద్ధ చూపాలని, మీ తల్లిదండ్రులు ఏ లక్ష్యంతో పంపిస్తున్నారో దానిని పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడానికి ప్రణాళికా బద్ధంగా చదువును కొనసాగించాలని కోరారు. అనంతరం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆర్‌జెడి సమావేశమయ్యారు. విద్యార్థుల ప్రమాణాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవడానికి కావలసిన విద్యా ప్రమాణాలను ఏ విధంగా అమలు చేయాలో ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒలు జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సిహెచ్. ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఆర్‌జెడి విజయభాస్కరరావు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చంద్రబాబుకు ముందస్తుగా తెలియదా?
- తల్లికి వందనం, రైతులకు పెట్టుబడి సాయంపై మీనమేషాలెందుకు?
- ఎరువుల కొరత లేకుండా చూడాలి • జొన్నాడ టోల్‌గేట్ టిడిపి తప్పిదమే
- చేతనైతే కేంద్రాన్ని ఒప్పించి రద్దు చేయించాలి
- ప్రజాశక్తితో వైసిపి ఉత్తరాంధ్ర డిప్యూటీ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు

టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని వైసిపి ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్, జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితులు సిఎం చంద్రబాబుకు ఎన్నికలకు ముందు తెలియదా? అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే తల్లికి వందనం, రైతులకు పెట్టుబడి సాయంతోపాటు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎరువులు అందుబాటులో లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం, స్పందించాలని కోరారు. తనను కలిసిన ప్రజాశక్తికి ఆయన ముఖాముఖి ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

ఎన్నికల్లో టిడిపి, జనసేన ఇచ్చిన హామీల అమలు కోసం జనాలు ఎదురు చూస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు దాటిపోయింది. ఇంకెప్పుడు తల్లికి వందనం అమలు చేస్తారు? దీనికి సమాధానం చెప్పాల్సిన సిఎం చంద్రబాబు పరిస్థితి రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవరం ఉందంటూ పదేపదే వ్యాఖ్యానించడంలో అర్థం ఏమిటి? విద్యాశాఖ మంత్రి లోకేష్ మరో అడుగు ముందుకువేసి తల్లికి వందనం అమలు కోసం సంఘాలతో మాట్లాడుతామని, రోడ్ మ్యాప్ తయారు చేస్తామనడం మీనమీషాలు లెక్కించడమే. ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికీ ఇస్తామన్నారు కాదా. అంతకన్నా ఇంకేం ప్రామాణికం కావాలి. బాబు, లోకేష్ మాటల్ని బట్టి ప్రభుత్వం చేతులెత్తేసినట్టుగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు చంద్రబాబుకు ముందుగా తెలియవా? ఇలాంటి మాటలు మానుకుని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి. ముఖ్యంగా సూపర్ సిక్స్ అమలకు ఎందుకు జాప్యం జరుగుతోంది. చంద్రబాబు మాదిరిగా జగన్ మాయమాటలు చెప్పలేదు. ఎలాగైనా తిరిగి అధికారంలోకి వచ్చేయాలన్న తాపత్రయంతో కాకుండా రాష్ట్రంలోవున్న పరిస్థితిని బట్టి మాత్రమే హామీలు ఇచ్చారు. తల్లికి వందనం పథకం జగన్ ప్రభుత్వం నుంచి కాపీ కొట్టినప్పటికీ అమలు చేయడం లేదు. దీనిపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కూడా స్పందించాలి. తమ పార్టీ తరపున ప్రజల కోసం పోరాడుతాం. ఓట్లేసి గెలిపించుకున్న ప్రజలకు ప్రభుత్వ మెడలు వంచి అమలు చేయించుకోవాల్సిన బాధ్యత ఉంది.

గతంలో కేంద్ర సాయంతో కలిసి ఖరీఫ్ ప్రారంభంలోనే రైతు భరోసా పథకం ద్వారా వైసిపి ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాయం అందించేది. ప్రస్తుతం ఉబాలు ప్రారంభమైనా ఎలాంటి సాయమూ అందించలేదు. ఎన్నికలకు ముందు రైతులకు రూ.20వేలు పెట్టుబడిసాయం అందిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయాలి. ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగుకు అవసరమైన ఎరువులు పూర్తిస్థాయిలో లేవు. ముఖ్యంగా డిఎపి ప్రభుత్వ ధరకు మించి ప్రైవేటు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఇది రైతులకు తలకు మించిన భారంగా మారింది. మన జిల్లాకు రావాల్సిన ఒక రేక్ ఇటీవలే తెలంగాణా రాష్ట్రానికి తరలించుకుపోయినా, మన జిల్లాకు చెందిన పాలకులు కనీసం నోరు మెదపకపోవడం దురదృష్టకరం. వైసిపి ప్రభుత్వంలో మునుపెన్నడూ ఇటువంటి పరిస్థితి ఎదురవ్వలేదు. ఇప్పటికైనా స్పందించాలని వైసిపి కోరుతోంది.

మన జిల్లాలోని గిరిజన విశ్వవిద్యాలయాన్ని మన్యానికి చేరువలో ఉంటే గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని అప్పట్లో మా ప్రభుత్వం భావించింది. అందులో భాగంగానే సాలూరు నియోజకవర్గం పరిధిలోని భూసేకరణ చేపట్టి, పనులు కూడా చేపట్టాం. ప్రస్తుతం రూ.కోట్ల విలువైన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో తిరిగి కొత్తవలసకు మార్పుచేస్తామనడం ఏమాత్రం సమంజసం కాదు. ప్రజలు కూడా హర్షించే పరిస్థితి లేదు. వర్శిటీ నిర్మాణ విషయంలో సాగదీసే కన్నా నిర్మాణాలను ముందుకు తీసుకెళ్తే జిల్లాకు మేలు జరుగుతుంది. ఈ విషయమై ప్రభుత్వం పునరాలోంచించాల్సిన అవసరం ఉంది.

జొన్నాడ వద్ద టోల్‌గేట్ భారం నుంచి ప్రజల్ని విముక్తి కలిగించాలంటే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలి. అవసరమైతే పార్లమెంటులో చర్చించాలి. అంతే తప్ప, టోల్‌గేట్ వద్ద ధర్నాలు చేసి ప్రజల్ని మెప్పించాలనుకుంటే ఎవరికైనా అది సాధ్యమయ్యే పనికాదు. ఎందుకంటే, అది కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రిత్వ శాఖ పరిధిలోని సమస్య. వాస్తవానికి 2016-17లోని టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగానే ఇక్కడ టోల్ గేట్ ఏర్పాటు చేయడానికి నాటి పాలకులు టెండర్ ఒప్పందం కుదిర్చారు. అంతమాత్రాన తాము టోల్‌గేట్ భారాన్ని మోపడం పట్ల సమర్థించడం లేదు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలే ఉన్నాయి కాబట్టి, టోల్ ఛార్జీల భారం తగ్గించే అవకాశం, బాధ్యత ఆయా ప్రభుత్వాలకే ఉన్నాయి.

సిటియులో యుజి అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న వివిధ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విసి ప్రొఫెసర్ కట్టమని తెలిపారు. బిఎస్సీ కెమిస్ట్రీ, బోటని, జియాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్, బిబిఎ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఇటీవల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) నిర్వహించిన సియుఇటి పరీక్ష రాసిన వారంతా దరఖాస్తు చేసేందుకు అర్హులని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో, అత్యున్నత విద్యా ప్రమాణాలు గలిగిన విద్య అందించబడుతుందని, దానితోపాటు విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి, ఉద్యోగ ఉపాది కల్పనకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. యుజి ప్రోగ్రామ్‌లకు దరఖాస్తు చేయదలచిన వారు www.ctuap.ac.in లేదా https://ctuapcuet.samarth.edu.in ద్వారా తమ పేరును ఈనెల 16వం తేదీ లోగా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్‌ను లేదా ఫోన్ నెంబర్ 0892296033ను గాని యూనివర్సిటీ పనివేళలలో సంప్రదించాలని విసి తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

వంగర : వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు డిప్యూటీ డిఇఒ కెవి రమణయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన ఓపెన్ స్కూల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర విద్య ద్వారా పదో తరగతి, ఇంటర్ చదువుకోవాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం కోరారు.

కోఆర్డినేటర్‌గా జయకృష్ణ

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ మండల ఎఐ కోఆర్డినేటర్‌గా వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఎస్.జయకృష్ణ ఎంపికయ్యారు. ఆయనను ఎంఇఒ దుర్గారావు, ఎం.రమణమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఎఇఒ కోఆర్డినేటర్ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

చెరకు సాగుపై అవగాహన సదస్సు

రేగిడి : మండలంలోని ఉంగరాడమెట్ట వద్ద చెరకు ప్రాంతీయ కార్యాలయంలో సంకిలి ఇఐడి ప్యారీ చక్కెర కర్మాగార యాజమాన్యం ఆధ్వర్యంలో చెరకు పంట సాగు, అధిక దిగుబడుల మెళకువలపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేన్ డిజిఎం రమేష్ మాట్లాడుతూ దిగుబడులు పెంచడానికి ఐదు సూత్రాలతో రైతులకు దిశానిర్దేశం చేశారు. కలుపు నివారణ, ఎరువులు యాజమాన్యం, దారపు చాళ్ల పద్ధతి, విత్తన ఎంపిక, సూక్ష్మ పోషకాల వినియోగం ద్వారా దిగుబడులు గణనీయంగా పెంచవచ్చని తెలిపారు. ఆర్అండ్ డి హెడ్ షణ్ముఖ సుందరం, మేనేజర్ రామచంద్రన్ మాట్లాడుతూ కొత్త వంగడాలు, అధిక దిగుబడులు, తెగుళ్ల నివారణ తదితర అంశాలపై రైతులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో కేన్ మేనేజర్లు కమల్ పట్నాయక్, మురళీ, డివిజన్ ఇన్చార్జి అశోక్,క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చెరకు ఉత్పత్తిదారుల సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం

బొబ్బిలి : ది బొబ్బిలి షుగర్ కేన్ గ్రోయర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక చెరకు ఉత్పత్తిదారుల సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. సొసైటీ చైర్మన్‌గా సబ్బాన శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌గా బేతనపల్లి సత్యం, కార్యదర్శిగా యాళ్ల శ్రీనివాసరావు, మరో ఆరుగురిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చెరకు రైతుల సమస్యలు పరిష్కారానికి పని చేస్తామని సొసైటీ నూతన సభ్యులు చెప్పారు.

వారానికోరోజు డ్రైడే తప్పనిసరి

బొబ్బిలి : దోమల నివారణకు వారానికి ఒకసారి డ్రైడే తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి కోరారు. పట్టణంలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎలు ఇంటింటికి వెళ్లి వాటర్ ట్యాంకులు, డ్రమ్ములు, కుండీలు, కూలర్స్, రిఫ్రిజిరేటర్లలో ఉన్న నిల్వ ఉన్న నీరును బయటకు పారబోసి శుభ్రం చేశారు. ప్రతి వారానికి ఒకసారి శుభ్రం చేయడం వలన దోమలను నివారించవచ్చునని చెప్పారు.

హైకోర్టు జడ్జి దుర్గాప్రసాద్‌కు సన్మానం

బొబ్బిలి : హైకోర్టు జడ్జిగా ఉద్యోగ విరమణ చేసిన యు.దుర్గాప్రసాద్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టులో సన్మానించారు. జడ్జిగా శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు జె.శ్రీనివాసరావు, గంటి శర్మ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సత్కారం

భోగాపురం : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ఎం.సురేష్‌ను వైసిపి మండల నాయకులు శుక్రవారం కలిశారు. వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు ఆయనను కలిసి సత్కరించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని ఆయనను కోరారు. నాయకులు రావాడ బాబు, సుందర హరీష్, దల్లి శ్రీనివాసరావు, పూడి నూకరాజు, ఎ.పైడినాయుడు, కొత్తయ్య రెడ్డి, కిలారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రోన్లపై అవగాహన

నెల్లిమర్ల : సమాజంలో డ్రోన్ల వల్ల కలిగే ప్రయోజనాల గురించి సూపర్బ్ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డ్రోన్ టెక్నాలజీ హెడ్ పి.నాగప్రవీణ్ వివరించారు. శుక్రవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజినీరింగ్, సిఎస్ఇ విద్యార్థులకు డ్రోన్లలో రకాలు, డ్రోన్లు ఎలా పనిచేస్తాయి? అనే అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, విభాగాధిపతి డాక్టర్ ఎస్‌విఎస్‌కె దీపక్ కుమార్, ప్రాజెక్టు అసోసియేట్ ఆర్.సూర్యతేజ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్రత్ కుమార్ పరిడా, కురిటి జోగినాయుడు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో స్వచ్ఛభారత్

విజయనగరం టౌన్ : జెఎన్‌టియుజివి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులు పిచ్చిమొక్కలు తొలగించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ (ఇంఛార్జ్) ప్రొఫెసర్ డి. రాజ్యలక్ష్మి అభినందించారు. ప్రతీ విద్యార్థి తన చుట్టు వున్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా వుండాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులను జెఎన్‌టియు జివి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.కె. శ్రీకుమార్, వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జె. నాగరాజు అభినందించారు.

పుస్తకాలు, పండ్లు పంపిణీ

విజయనగరం టౌన్ :

సినీ హీరో మహేష్‌బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం నగరంలో ఘనంగా జరిగాయి. మహేష్ బాబు అభిమానులు పట్టణంలోని పేర్లవారి చెవిటి, మూగ, మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేశారు. అనంతరం నోట్ పుస్తకాలు, పెన్నులు , పెన్సిళ్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమాని డి.హుస్సేన్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.వి.రమణ రాజు, కార్యదర్శి డి.రాంబాబు, బి.అప్పారావు, సాంబ, కామేష్, శేఖర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ స్మృతివనంపై దాడి దారుణం

మాజీ ఎమ్మెల్యేలు శంబంగి, కడుబండి

ప్రజాశక్తి-బొబ్బిలి

కూటమి శ్రేణులు విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనాన్ని విధ్వంసానికి పాల్పడటం దారుణమని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఖండించారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా పట్టణంలోని ఎస్‌బిఐ బ్రాంచి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చేందుకు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కూటమి శ్రేణులు సుత్తులతో, ఇతర పరికరాలతో ధ్వంసం చేసేందుకు బరితెగించాయని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ప్రోద్భలంతో ఇంత దారుణానికి ఒడిగట్టారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం వచ్చిన రెండు నెలలుగా రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తప్ప ప్రజలకు చేసింది కానీ,

బొబ్బిలిలో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి, నాయకులు

కొత్తవలసలో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులు

చేయాల్సింది కానీ ఏమీ లేదన్నారు.

కొత్తవలస : కొత్తవలస జంక్షన్‌లో బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాలాభిషేకం చేసి, నిరసన తెలిపారు. విజయవాడలో అంబేద్కర్ స్మృతివనంపై కూటమి నేతల విధ్వంసాన్ని ఎమ్మెల్యే ఖండించారు. కార్యక్రమంలో కొప్పలవెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, కొత్తవలస సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, వైసిపి మండల అధ్యక్షులు వబ్బిన నాయుడు, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, తుమ్మికాపల్లి సర్పంచ్ విరోతి కొండలరావు, గొర్రెపల్లి రవికుమార్, బొంతల వెంకటరావు, సంతపాలెం ఎంపిటిసి వెలగల వెంకటరమణ, సర్పంచులు సింగంపల్లి గణేష్, ఈశ్వరరావు, గేదెల త్రినాథరావు, కోన దేముడు, సీనియర్ నాయకులు మాధవరావు, రఘు ఏడుకొండలు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : అంబేద్కర్ విగ్రహ శిలాఫలకం కూల్చివేత దారుణమని వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు ఖండించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ శిలాఫలకాలను సుత్తులు, ఇనుప రాడ్లతో కూల్చివేతకు పాల్పడడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వాన్ని మంచి చేస్తారని ప్రజలు ఎన్నుకుంటే, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

'ప్రజాస్వామ్యంలో విలువలు పోయాయి'

భోగాపురం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజాస్వామ్యంలో విలువలు పోయాయని వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆక్షేపించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్దనున్న మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పేరును తొలగించడం దారుణమన్నారు. తొలగించిన వ్యక్తులపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఇలాంటి దారుణాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే అనేకమంది వైసిపి కార్యకర్తలపై దాడి చేసి చంపేసిన ఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి చర్యలు వెంటనే వీడాలని సూచించారు. వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిపి అనూష రెడ్డి, శివారెడ్డి, జెడ్‌పిటిసి మంజులత, తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి-భోగాపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం మాధవి

మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు వెల్లువెత్తాయి. వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే లోకం మాధవి సానుకూలంగా స్పందించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి ఉప్పాడ అనూషరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే లోకం మాధవితోపాటు జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ.రావివలస సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి మాట్లాడుతూ గత రెండున్నరేళ్లుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి పంచాయతీలకు స్టాంప్‌డ్యూటీ పడటం లేదని తెలిపారు. జలజీవన్ మిషన్ కార్యక్రమంలో ఇంటింటి కుళాయిల కోసం గ్రామాల్లోని సిమెంటు రోడ్లను ఇస్టానుసారంగా తవ్వేశారని తెలిపారు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లను తిరిగి పూడ్చేందుకు నిధులు ఇవ్వాలని కోరారు. అనంతరం కవులవాడ ఎంపిటిసి కోరాడ పద్మ మాట్లాడుతూ విమానాశ్రయ నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఇచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీల్లోని ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని తెలిపారు. జమ్మయ్యపేట రహదారిని విమానాశ్రయ నిర్మాణంలో తొలగించడంతో కొత్త రోడ్డు వేయలేదని ప్రస్తావించారు. ఆర్అండ్ఆర్ కాలనీలో కొంతమంది వ్యక్తులు స్థలాలను ఆక్రమించారని చెప్పడంతో అలాంటి వాటిని తొలగించాలని జెడ్‌పి చైర్మన్.. తహశీల్దార్ సురేష్‌ను ఆదేశించారు. గూడెపువలస సర్పంచ్ మట్టా అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ విమానాశ్రయం నిర్మిస్తున్న ప్రాంతంలో వర్షాలకు నీరంతా గ్రామాలపైకి వచ్చేస్తోందని తెలిపారు. సరైన కల్వర్టులు నిర్మించి నీటిని బయటకు మళ్లించాలని కోరారు. విమానాశ్రయం నిర్మాణంలో గ్రామాలను తొలగించేటప్పుడు ఎస్‌సి, ఎస్‌టి లబ్దిదారులకు అదనంగా రూ.50 వేలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని తెలిపారు. రామచంద్రపేట సర్పంచ్ దుక్క గౌరి మాట్లాడుతూ తమ గ్రామానికి ఆనుకొని కొత్తగా క్వారీ ఏర్పాటు చేశారని, దీనివల్ల రానున్న రోజుల్లో చాలా ఇబ్బందులు పడతామని తెలిపారు. అడ్డుకుంటామనే ఉద్దేశంతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే ఉన్న క్వారీలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయంలో రామచంద్రపేట గ్రామస్తులకు చాలా అన్యాయం జరిగిందన్నారు. దీనిని అందరం అంగీకరిస్తున్నామని, కొత్త క్వారీ మరొకటి దొరికేవరకు కొంత ఇబ్బందులు తప్పవని తెలిపారు. విద్యుత్తు సమస్యలు ఉన్నందున దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సభ్యులు విద్యుత్‌శాఖ ఎఇ మస్తాన్‌వలిని కోరారు. విమానాశ్రయ అప్రోచ్ రోడ్డులో ఉన్న బైరెడ్డిపాలెం పాఠశాలను ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని చెప్పడంతో దీనిపై అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. పరిహారం వచ్చినప్పటికీ నిర్మాణానికి స్థలం లేదని విద్యాశాఖాధికారులు తెలిపారు. గూడెపువలస ఆర్అండ్ఆర్ కాలనీలో పాఠశాలను ఇంకా అప్పజెప్పలేదని తెలిపారు. తమ సొంత నిధులతో రహదారి మరమ్మతులు చేసుకుంటే క్వారీ లారీలు ఇష్టానుసారంగా తిరగడంతో రహదారి పాడైపోతుందని కొండ్రాజుపాలెం సర్పంచ్ అన్నారు. దీనిపై క్వారీ యజమానులను ప్రశ్నించినా పట్టించుకోవడం లేదన్నారు.

భోగాపురం సిఐ తిరిగి తమను బెదిరించి క్వారీల వ్యవహారంలో దూరితే లోపల వేసేస్తానని అంటున్నారని సర్పంచ్ కుమారుడు చిన్నారావు సభ దృష్టికి తీసుకువచ్చారు. సభ్యుల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ చంద్రకళ, ప్రత్యేక అధికారి సంధ్యారాణి, జెడ్‌పిటిసి పడాల మంజులత, వైస్ ఎంపిపి రావాడ బాబు, పడాల సత్యవతి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ వైకుంఠం నాయుడు, ఎపిఒ ఆదిబాబు, వైద్యాధికారి తిరుపతిస్వామి, ఎఒ హరికృష్ణ, సర్పంచులు కర్రోతు వెంకటరమణ, ఎ.పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేగిడి.. శిక్షణకు హాజరైన సర్పంచులు, కార్యదర్శులు

అభివృద్ధి బాటలో నడిపించాలి

ప్రజాశక్తి-నెల్లిమర్ల

పంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపించాలని ఎంపిడిఒ జి.రామారావు.. సర్పంచులు, కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రెండో రోజు సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఒటిలు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రేగిడి : సర్పంచులు పంచాయతీ అభివృద్ధిపై ఇచ్చిన శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శ్యామల కుమారి, ఇఒపిఆర్‌డి ఎవి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రెండో రోజు సర్పంచులకు, కార్యదర్శులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు కీలకమన్నారు. కార్యక్రమంలో ఎఒ నాగమణి, ఎస్ఎ వెంకటరమణ, డిడిఒలు గోపాలనాయుడు, శ్యామసుందర్, దాలినాయుడు, జ్యోతిర్మయి, జగదాంబ పాల్గొన్నారు.

సర్పంచుల లేక.. శిక్షణ వెలవెల

వంగర : పంచాయతీల అభివృద్ధి కోసం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం వెలవెలబోయింది. వంగర మండలంలో 29 పంచాయతీలకు గాను రెండో రోజు శుక్రవారం నిర్వహించిన శిక్షణకు ఉదయం 11.20 గంటలైనా ఒక్క సర్పంచ్ కూడా హాజరు కాలేదు. కొద్దిమంది పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఒ సల్మాన్ రాజు మాత్రమే హాజరయ్యారు. దీంతో 11.30 గంటల వరకు శిక్షణ సమావేశం ప్రారంభం కాలేదు. అక్కడ ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. కనీసం పంచాయతీ కార్యదర్శులు కూడా ఇలాంటి శిక్షణకు సమయపాలన పాటించడం లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎంపిడిఒను 'ప్రజాశక్తి' వివరణ కోరగా ప్రజాప్రతినిధులకు ఏం చెప్పగలమని అన్నారు.

తలగాంలో పొలంబడి

ప్రజాశక్తి-వంగర

మండలంలోని తలగాం గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. పంటల సాగులో రైతుల మేధస్సును పెంచేందుకే పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎఒ తట్టికోట కన్నబాబు తెలిపారు. వరి నారు మొదలు భాగాన్ని సుడోమనాస్ ద్రావణంలో ముంచిన తర్వాత నాట్లు వేస్తే అగ్గి తెగులు, పొడతెగులు, ఆకు ఎండు తెగులును నివారించవచ్చున్నారు.

'పుష్పగిరి'లో నేత్ర వైద్యంపై వర్క్‌షాప్

ప్రజాశక్తి-విజయనగరం

వర్క్‌షాప్‌కు హాజరైన ఆప్తాలమిక్, కంటివెలుగు అధికారులతో డిఎంహెచ్ఒ భాస్కరరావు

విజయనగరంలోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో శుక్రవారం ఒక రోజు సిఎంఇ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, అనకాపల్లి, పార్వతీపురం, అల్లూరి సీతారామ రాజు జిల్లాల పారామెడికల్ ఆప్తాలమిక్, కంటి వెలుగు అధికారులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్. భాస్కరరావు మాట్లాడుతూ కంటికి సంబంధించిన సేవలను మరింత విస్తృతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందివ్వాలని కోరారు. కంటి వెలుగుకు సంబంధించిన అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి వైస్ చైర్మన్ డాక్టర్ విశాల గోవిందహరి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అత్యుత్తమ సేవలందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. తమ సంస్థ ద్వారా పేద ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి సిఇఒ రాజశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీతం, ఎంఎస్‌హెచ్ అకాడమీ ఇన్ రీసెర్చ్ మధ్య ఎంఒయు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం), ఎం.ఎస్.హెచ్ అకాడమీ ఇన్ రీసెర్చ్ (పుదుచ్చేరి) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. కళాశాల ప్రిన్సిపాల్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ సీతం కళాశాలలో అధ్యాపకుల కోసం సదస్సు నిర్వహించడం, ఆధునిక సాంకేతికతలపై దృష్టి సారించేలా బోధన అవలంభించడం ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశి భూషణరావు ఆధ్వర్యాన ప్రిన్సిపల్, ఎం.ఎస్.హెచ్ అకాడమీ ఇన్ రీసెర్చ్ ఎండి టి.రాజ సంతోష్ కుమార్ ఒప్పందంపై సంతకాలు చేశారు. వైస్‌ప్రిన్సిపాల్ (అడ్మిన్) డాక్టర్ టి.డి.వి.ఎ నాయుడు, ఆర్అండ్‌డి డీన్ డాక్టర్ వై. నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పురపరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ - నెల్లిమర్ల నగర పంచాయతీ

1. మొత్తం పనులు : 5 (అయిదు)	2. మొత్తం పనుల విలువ : రూ.19.39 లక్షలు
1.బిడ్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది	: 09.08.2024 సమయం : 5.00 PM
2.బిడ్ డౌన్ లోడింగ్ ముగింపు తేది	: 16.08.2024 సమయం : 04.00 PM
3.చివర తేది & సమయం బిడ్స్ స్వీకరణ కొరకు	: 16.08.2024 సమయం : 04.30 PM

Note: Any addendum/ Corrigendum/Bid Clarification/Time Extension shall be issued on the website only NO Separate press notification shall be issued

తదుపరి వివరములు కొరకు సంప్రదించండి: https://tender.apeprocurement.gov.in,
Contact No: 8520008977

కమీషనరు
నెల్లిమర్ల నగర పంచాయతీ.

టూటౌన్ సిఐ శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషను సిఐగా టి.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి వకుల్ జిందాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ 2వ పట్టణ పిఎస్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల దిశా నిర్దేశం చేశారు. గజపతినగరం: స్థానిక సర్కిల్ కార్యాలయంలో సిఐ జివి రమణ బాధ్యతలు చేపట్టారు. ఆయన కూడాఎస్‌పిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

వరద బాధితులకు విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-శృంగవరపుకోట

వయనాడ్ వరద బాధితుల కోసం సిపిఎం మండల కార్యదర్శి మద్దిల రమణ ఆధ్వర్యాన పట్టణంలో శుక్రవారం సహాయనిధి సేకరించారు. రూ.1856 విరాళాలు వచ్చినట్లు రమణ తెలిపారు. మానవతా దృక్పథంతో మన ప్రాంతం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి, వరద బాధితులకు ఆర్థిక సహకారం అందించాలని ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు, నాయకులు చల్ల జగన్, గొల్ల సత్యనారాయణ, గమ్మెల సన్యాసిరావు, సిధరీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విశ్వబ్రాహ్మణ స్వర్ణకార వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే పి. అదితి విజయలక్ష్మి గజపతిరాజును సత్కరించారు. స్థానిక బొండాడ వీధిలో ఉన్న సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెకు స్వర్ణకార సంఘం ప్రతినిధులు, విశ్వబ్రాహ్మణులు అభినందనలు తెలిపి పుష్పగుచ్చాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లక్కోజు శేఖర్, కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు, కిల్లంపల్లి ఆచారి, జానా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బాలిక ఆత్మహత్య

ప్రజాశక్తి-రామభద్రపురం

మండల పరిధిలోని చెదరడవలస గ్రామానికి చెందిన బాలిక నీలాద్రి గౌరమ్మ (16) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ జ్ఞానప్రసాద్ కథనం ప్రకారం.. ఈ నెల ఏడో తేదీ ఉదయం గౌరమ్మ గడ్డిమందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108లో బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం ఆమె మృతిచెందింది. ఆమె తండ్రి నీలాద్రి పొట్టన్నదొర ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. గౌరమ్మ 9వ తరగతి చదివి మానేసిందని, తండ్రి మందలించడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడిందని తెలిపారు.

11 మంది అరెస్ట్

ప్రజాశక్తి-భోగాపురం

పేకాట ఆడుతున్న 11 మందిని శుక్రవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి లక్షా 26వేలు రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని రావాడ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది. సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు.

జయప్రకాశ్ పాఠశాల రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి-బొబ్బిలి

పట్టణంలోని జయప్రకాశ్ పాఠశాల రోడ్డుకు మోక్షం లభించనుంది. జయప్రకాశ్ పాఠశాల రోడ్డుపై పెద్ద గోతులు ఏర్పడడంతో ఈ నెల ఒకటో తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడో తరగతి బాలుడు మరణించాడు. దీంతో రోడ్డు బాగు చేయాలని స్థానికులు ఆందోళన చేశారు. ఎమ్మెల్యే బేబినాయన, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, కమిషనర్ రామలక్ష్మి స్పందించి రోడ్డు బాగు చేస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం రోడ్డు బాగు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పాడైపోయిన రోడ్లు బాగు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని పట్టణ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఎఒకు సన్మానం

ప్రజాశక్తి-వేపాడ

వేపాడ ఎంపిడిఒ కార్యాలయంలో పరిపాలన విభాగం అధికారిగా ప్రకాశరావు విధులు నిర్వహిస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ప్రకాశరావు దంపతులను కార్యాలయ సిబ్బంది, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నిశ్చల, ఇఒపిఆర్‌డి ఉమ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎఒ ప్రకాశరావు దంపతులను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

In the Honourable Court of Senior Civil Judge at Vizianagaram
IP No. 10/2024

Between:
Pandranki Jatlayya, S/o late Papinaidu, 51 years, r/o Mentada Village and Mandal, Vizianagaram Dist. ....Petitioner
And :
Chundru Satyanarayana, s/o late Sarayya, 53 years, r/o Chitteyyavalasa Village, Gajapathi nagaram Mandalam, Vizianagaram Dist. (RV) ......Respondents

ఇందుమూలంగా పైన తెలిపిన ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, మెంటాడ మండలం, మెంటాడ గ్రామ కాపురస్తుడు పాండ్రంకి లేటు పాపినాయుడు గారి కుమారుడు జట్లయ్యగారు తనకున్న అప్పులు చెల్లించశక్తి లేనివాడినని తీర్పు చెయ్యమని మరియు పైన తెలిపిన ప్రతివాది నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జికోర్టు, విజయనగరంలో IP No. 10/2024 దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన ప్రతివాదికి అభ్యంతరములు యున్నఎడల స్వయంగా కాని, వకీలు ద్వారా కాని **తేది 21-08-2024 ఉదయం 10-30 నిIIలకు** పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని ఎడల శ్రీ కోర్టువారు పరోక్షముగా తీర్మానించడమగునని ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయడమైనది.

K. Murali Mohana Rao
Advocate & Notary
Pradeep Nagar, Vizianagaram,
Cell : 9908680792

IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
HMOP 35/2023

Between:
Ch. Ganesh Rao ......Petitioner
And :
Ch. Swathi Kumari .....Defendant/Respondent
To
Chinthada Swathi Kumari, W/o Ch. Ganesh Rao, D/o Thirupathi Rao, R/o Agraharam, Bobbili, Vizianagaram Dist.

పై నెంబరు దావాను వాది దాఖలు చేసుకున్నారు. మీకు నోటీసు అందజేసేందుకు ప్రత్యామ్నాయంగా పేపరు పబ్లికేషన్ ద్వారా **తే 28-8-2024ది ఉదయం 10-30 గంIIలకు** వాయిదా అయి ఉన్నది. కావున మీరు గాని, మీ తరపు లాయరు ద్వారా గాని కోర్టుకి హాజరై మీకున్న ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో మీపై పరోక్షంగా వున్న ఆధారాల మేరకు తీర్మానం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

Guvvala Tirupathi Rao
Advocate for petitioner
VIZIANAGARAM
Cell : 9502115202

(SUIT SUMMONS)
IN THE HONOURABLE COURT OF THE DISTRICT JUDGE, VIZIANAGARAM
O.S. 45/2023

Between:
Bora Narasinga Rao, ...Plaintiff
And
Lankalapalli Uma Maheswara Rao @ Mahesh & another ......Defendants
To
D-2 Lankalapalli Chandra Sekhar, S/o Uma Maheswara Rao @ Mahesh, aged 25 years, Lankapallipalem (vil), Poosapatirega (m), Vizianagaram Dist

ఇందలి వాది వేసిన దావాలో పరిహార నిమిత్తం మిమ్ములను పార్టీగా చేర్చినందు వలన శ్రీ కోర్ట్ వారు మిమ్ములను కుద్దుగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **తే 27.08.2024 ది న ఉదయం 10:30 గంటలకు** పై కోర్ట్ లో హాజరుకా వలసినదిగా హుకుం జారి చేస్తూ మరియు మీ వాదనను స్టేటేమెంట్, డాకుమెంట్స్ ను 90 రోజులలో దఖలు పరచ వలసిందిగా చెప్పినారు. మీరు హాజరు కాక పోయిన యెడల మీ పరోక్షము నందు పై దావాను తీర్మానం జరుగునని చెప్పడమైనది.

K.SRIHARI SARMA B.Sc. B.L
ADVOCATE
Kurellavari Street, Kothapeta,
Vizianagaram-2 (A.P) Cell:9441749037

IN THE HONOURABLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT VIZIANAGARAM
I.A.146/2024 O.S.38/2022

Between:
Sri Kotyada Uma Mahaeswara Rao .....Petitioner/Plaintiff
And:
Smt. Turparti Venkata lakshmi & 15others ......Respondents/Defendants
To,
R-1. Smt Turparti Venkata lakshmi W/o Appala Sanyasi Karunakarudu, Goljam Village, Lakkavarupu Kota Mandal, Vizianagaram District.
R-2. Smt Turparti Suneetha, D/o Appala Sanyasi Karunakarudu. Rest do-
R-3. Sri Turpati Sai Ram Kiran S/o Appala Sanyasi Karunakarudu, - Rest do-
R-5. Sri A.S.T.V. Vasu Turpati, S/o Appala Sanyasi Sundra Rao, Hindu, Age 45, Goljam Village, Lakkavarupu Kota Mandal, Vizianagaram District.
R-10. Sri Yeduvaka Venkata Ramana S/o Sanyasi, Hindu, Aged 48 Years. Goljam Village, Lakkavarupu Kota Mandal, Vizianagaram District.
R-12. Sri Gokada Chinam Naidu S/o Late Bangarayya Hindu, Aged 41 years, Bangarayya, Goljam Village, Lakkavarupu Kota Mandal, Vizianagaram District.
R-15. Sri Kadali Simhadri Rao S/o Raja Rao, Hindu, aged 39 years, -Rest do- .....Respondents/Defendants

NOTICE

Please take court notice/summons that the above I.A is filed against the Respondents 1 to 16. to restore the suit filed by the plaintiff duimissed for default on 18-10-2023 by the Honourble IV ADDL. DISTRICT JUDGE AT VIZIANAGARAM,due to non service of Court Sum- mons all of you i.e. Respondents No.1 to 3,5,10,12 and 15 Thus, the Hon'ble Court pleased an order to serve the summons/notice under substituted service to the above stated Respondents.

Therefore, hereby, informing you that the above matter is posted to **27-08-2024** for your appearance before the Honourable Senior Civil Judge at Vizianagaram at **10-30 A.M.** If you fail to attend on that day, the matter will be heard and decided exparty.

(By Court Order)
J.V.V.JAGADEESWARA RAO
M(J)SRILAKSHMI & G.RAMANJINEYULU,
Advocates,
Vizianagaram District. Cell: 9246616118